

RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్
వార్తా పత్రిక

విలేకరులు కావలెను
తెలుగు భాషపై పట్టు స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన ఉత్సాహవంతులైన
యువత యువకులకు జర్నలిస్ట్‌గా పనిచేసేందుకు సదావకాశం
న్యూస్ వార్ దిన పత్రిక
నూతన ఒరవడి ప్రత్యేక కథనాలతో మీ ముందుకు వస్తున్న న్యూస్‌వార్ దిన పత్రికలో
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,నియోజకవర్గాలు, మండల కేంద్రాలల్లో
వార్తాసేకరణకు విలేకరులు కావలెను ఆసక్తి కలవారు ఈ క్రింద నెంబర్‌ను సంప్రదించండి.
94409 91979

నల్లగొండ | epaper.news war.com | మంగళవారం 2, జూన్ 2026 | సంపుటి :16 సంచిక :63 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00

## పశ్చిమ బెంగాల్‌లో
# మంత్రివర్గ విస్తరణ..

2

**మంత్రులుగా 35 మంది ప్రమాణస్వీకారం..**



పశ్చిమ బెంగాల్‌లో ముఖ్యమంత్రి సువేందు అధికారి నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం మంత్రి వర్గాన్ని విస్తరించింది. ఈ రోజు (సోమవారం) 35 మంది బీజేపీ ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. కోల్‌కతా లోని లోక్ భవన్‌లో గవర్నర్ ఆర్.ఎన్.రవి వారితో ప్రమాణం చేయించారు. అర్జున్ సింగ్, తపస్ రాయ్, శరద్వాత్ ముఖర్జీ, జగన్నాథ్ ఛటోపాధ్యాయ, శంకర్ ఘోష్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.



## వర్షాభావంపై రైతులకు
# అవగాహన కల్పించాలి

- వర్షపాతం, ఎల్‌నినో ప్రభావంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- పంట మార్పిడి ప్రాధాన్యాన్ని అన్నదాతలకు తెలియజేయాలి
- ప్రాజెక్టుల మెయింటెనెన్స్ పనులపై ముఖ్యమంత్రి ఆరా
- గేట్లు, నిర్వహణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి
- అవసరమైన నిధులు తక్షణమే విడుదల చేయాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సెక్రటేరియట్‌లో సమీక్ష జరిగింది. నైరుతి రుతుపవనాలతో వచ్చే వర్షపాతం, ఎల్‌నినో ప్రభా వం, ఇతర అంశాలపై వాతావరణ శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ఇచ్చారు. వర్షాభావ పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సీఎం సూచించారు. తక్కువ నీరు వినియోగించుకునే పంటలపై రైతులకు వివరించాలన్నారు.


2 లో..




## నీట్ రీఎగ్జామ్‌పై సుప్రీంకోర్టు కీలక తీర్పు.. ఓఎంఆర్ విధానమే ఖరారు

నీట్-యూజీ రీఎగ్జామ్‌పై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెల్లడించింది. జూన్ 21వ తేదీన జరగబోయే చీజుజు పున:పరీక్షను కంప్యూటర్ ఆధారిత పరీక్ష( విధానంలో నిర్వహించాలనే పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. దీంతో పరీక్షను యథాతథంగా ఓఎంఆర్ పద్ధతిలోనే నిర్వహించాల్సి ఉంటు ందని స్పష్టం చేసింది.

2



## సుప్రీంకోర్టులో ఐదుగురు కొత్త న్యాయమూర్తుల నియామకం..

దేశ అత్యున్నత న్యాయస్థానంలో ఐదుగురు కొత్త న్యాయమూర్తులను నియమించినట్టు కేంద్ర న్యాయ శాఖ ప్రకటించింది. ఇటీవల భారత ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని సుప్రీం కోర్టు కొలీజియం సిఫార్సు చేసిన పేర్లకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడంతో ఈ నియామకాలు ఖరారయ్యాయి.

2

## కొత్త పార్టీ యోచనలో
# అన్నామలై..



మాజీ ఐపీఎస్ అధికారి, తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు కె.అన్నామలై రాజకీయంగా కీలక నిర్ణయం తీసుకోన్నా రంటూ ప్రచారం జరుగుతోంది. బీజేపీలో తన రాజకీయ భవిష్యత్తు విషయంలో ఆయన కొంతకాలంగా ఆలోచన చేస్తున్నారని చెబుతున్నారు. ఇందులో భాగంగా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌ను కలుసుకునేందుకు ఆపాయింట్‌మెంట్ కోరారని, జూన్ 3వ తేదీ లోపు అన్నామలై ఒక కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని ఆయన సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. దీంతో అన్నామలై ఎలాంటి నిర్ణయం తీసుకోనున్నారనే దానిపై రాజకీయ వర్గాలు, సామాజిక మాధ్యమాల్లో విస్తృత చర్చ జరుగుతోంది.

2



2

## నిరసనలకు సిద్ధం కండి..

తాను జూన్ 6న భారత్‌కు రానున్నట్టు కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే సోమవారం తెలిపారు. పరీక్ష నిర్వహణ లోపాల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో శాంతియుత నిరసన కార్యక్రమం చేపడతానని తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఒక వీడియో రిలీజ్ చేశారు. ఢిల్లీలో చేపట్టనున్న ఈ నిరసనలో విద్యార్థులు, తన మద్దతుదారులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## తెలంగాణలో పవన్ కళ్యాణ్
# సభ పెట్టుకోవచ్చు

**విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



2

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటై 12 ఏళ్లు అయిన తర్వాత తెలుగు రాష్ట్రాల మధ్య వైషమ్యాలు రెచ్చగొడుతోం దంటూ బీఆర్ఎస్ పార్టీపై ప్రభుత్వ విప్ యెన్నెం శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. తెలంగాణలో సభ పెట్టుకో వచ్చన్నారు. అయితే తెలంగాణను కించపరిస్తే మాత్రం ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.



2

రాజకీయాల్లోకి ఎందుకు

## వచ్చానా.. అనిపిస్తోంది: ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

సీఎల్పీ మీడియా హాల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన ఫోన్ మాత్రమే కాకుండా తన తల్లి, భార్య ఫోన్ నంబర్లను కూడా ట్యాప్ చేసినట్లు ఆరోపించారు.

## ధాన్యం కొనుగోళ్లలో రేవంత్
# సర్కార్ విఫలం: రాంచందర్‌రావు

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రైస్ మిల్లర్లతో కుమ్మక్కైందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు విమర్శించారు. చివరి గింజ వరకు ధాన్యం కొం టానని సీఎం చెప్పారని.. మరి ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. వడ్లను కేంద్రం ఎప్పుడు కొనదని.. ఆయా రాష్ట్రాలు కొన్న దానికి మాత్రమే రీయింబర్స్‌మెంట్ చేస్తుందని స్పష్టం చేశారు.

2





2

## ఆంధ్రా నాయకులతోనే పంచాయితీ.. కవిత సంచలన వ్యాఖ్యలు

మలి దశ తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలు చేశామని తెలంగాణ రక్షణ సేన(టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 'ఆంధ్రా, తెలంగాణ ప్రజల మధ్య ఎలాంటి విభేదాలు లేవు...

# వర్షాభావంపై రైతులకు అవగాహన కల్పించాలి

**వర్షపాతం, ఎల్‌నినో ప్రభావంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్**

**పంట మార్పిడి ప్రాధాన్యాన్ని అన్నదాతలకు తెలియజేయాలి**

**ప్రాజెక్టుల మెయింటెనెన్స్ పనులపై ముఖ్యమంత్రి ఆరా**

**గేట్లు, నిర్వహణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి**

**అవసరమైన నిధులు తక్షణమే విడుదల చేయాలి**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష**

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సెక్రటేరియట్‌లో సమీక్ష జరిగింది. నైరుతి రుతుపవనాలతో వచ్చే వర్షపాతం, ఎల్‌నినో ప్రభా వం, ఇతర అంశాలపై వాతావరణ శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ఇచ్చారు. వర్షాభావ పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సీఎం సూచించారు. తక్కువ నీరు వినియోగించుకునే పంటలపై రైతులకు వివరించాలన్నారు. పంట మార్పిడి ప్రాధాన్యాన్ని అన్నదాతలకు తెలియజేయాలని సీఎం ఆదేశించారు.

### ప్రాజెక్టుల మెయింటెనెన్స్ పనులపై ఆరా

తెలంగాణలో ప్రాజెక్టుల మెయింటెనెన్స్ పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. గేట్లు, నిర్వహణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టుల మెయింటెనెన్స్‌కు అవసరమైన నిధులు తక్షణమే విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారు. విపత్తు నిర్వహణ శాఖ వద్ద ఉన్న రూ.1000కోట్లను నిబంధనల ప్రకారం వినియోగించాలన్నారు. దెబ్బతిన్న రోడ్లు, కూలిపోయిన వంతెనల నిర్మాణానికి అవసరమైన నిధులు వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. విపత్తుల సమయంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం వాటిల్లినప్పుడు తక్షణమే అధికారులు స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ, నీటి పారుదల, పట్టణాభివృద్ధి, పంచాయతీ రాజ్, ఆరోగ్య, హోమ్, హైడ్రా, విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పశ్చిమ బెంగాల్‌లో మంత్రివర్గ విస్తరణ..

**మంత్రులుగా 35మంది ప్రమాణస్వీకారం..**

కోల్‌కతా: న్యూస్‌వార్ ప్రతినిధి

పశ్చిమ బెంగాల్‌లో ముఖ్యమంత్రి సువేందు అధికారి నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం మంత్రివర్గాన్ని విస్తరించింది. ఈ రోజు (సోమవారం) 35 మంది బీజేపీ ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. కోల్‌కతా లోని లోక్ భవన్‌లో గవర్నర్ ఆర్.ఎన్.రవి వారితో ప్రమాణం చేయించారు. అర్జున్ సింగ్, తపస్ రాయ్, శరద్వాత్ ముఖర్జీ, జగన్నాథ్ ఛటోపాధ్యాయ, శంకర్ ఘోష్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే స్వపన్ దాస్‌గుప్తా, దూద్ కుమార్ మోండల్, దీపక్ బర్మన్, మనోజ్ ఒరాన్, గౌరీ శంకర్ ఘోష్ సహా పలువురు ఎమ్మెల్యేలు మంత్రులుగా బాధ్యతలు చేపట్టారు. దీంతో సీఎం సువేందు అధికారితో సహా పశ్చిమ బెంగాల్ కేబినెట్‌లో మంత్రుల సంఖ్య 41కి చేరింది. రాష్ట్రంలో గరిష్ఠంగా 44 మంది మంత్రులు ఉండేందుకు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 164 అవకాశం కల్పిస్తోంది. కాగా, ఏప్రిల్ నెలలో రెండు విడతల్లో జరిగిన పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. ఈ మేరకు కోల్‌కతాలో మే 9న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణస్వీకారం చేశారు. ఆయనతో పాటు దిలీప్ ఘోష్, అగ్నిమిత్ర పాల్, నిసిత్ ప్రమాణిక్, అశోక్ కీర్తానియా, క్షుదీరామ్ టుడు మంత్రులుగా బాధ్యతలు స్వీకరించారు. వీరితో గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రమాణస్వీకారం చేయించారు. తాజాగా మరో 35 మంది మంత్రులు బాధ్యతలు చేపట్టారు.

# నీట్ రీఎగ్జామ్‌పై సుప్రీంకోర్టు కీలక తీర్పు.. ఓఎంఆర్ విధానమే ఖరారు

ఢిల్లీ, న్యూస్‌వార్ ప్రతినిధి

నీట్–యూజీ రీఎగ్జామ్‌పై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెల్లడించింది. జూన్ 21వ తేదీన జరగబోయే చీజుజు పున:పరీక్షను కంప్యూటర్ ఆధారిత పరీక్ష( విధానంలో నిర్వహించాలనే పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. దీంతో పరీక్షను యథాతథంగా ఓఎంఆర్ పద్ధతిలోనే నిర్వహించాల్సి ఉంటు ందని స్పష్టం చేసింది. ఈ కేసును విచారించిన సుప్రీంకోర్టు బెంచ్, పరీక్షా విధానాన్ని అకస్మాత్తుగా మార్చడం ఆచరణాత్మకంగా సాధ్యం కాదని పేర్కొంది. సమయాభావం, అలాగే పరీక్ష నిర్వహణ సంస్థ అయిన ఎన్‌టీఏ పై ఉన్న భారీ నిర్వహణ ఒత్తిడిని పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. పిటిషనర్లు, ముఖ్యంగా ఆర్‌జెడీ ఎంపీ సుధాకర్ సింగ్ దాఖలు చేసిన పిటిషన్‌లో నీట్ పరీక్షలో సంస్కరణలు అవసరమని వాదించారు. పరీక్షను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించడంతో పాటు, ప్రశ్నపత్రాల భద్రత కోసం ఎన్‌క్రిప్టెడ్ సిస్టమ్ ఉపయోగించాలని, అలాగే కృత్రిమ మేధస్సు ఆధారిత నిఘా వ్యవస్థలు అమలు చేయాలని సూచించారు. అంతేకాకుండా, ప్రస్తుత పరీక్ష నిర్వహణ సంస్థ చీూా స్థానంలో కొత్త స్వతంత్ర అథారిటీని ఏర్పాటు చేయాలని కూడా పిటిషనర్ డిమాండ్ చేశారు. అయితే, సుప్రీంకోర్టు ఈ దశలో తక్షణ మార్పులు అమలు చేయడం సాధ్యం కాదని స్పష్టం చేస్తూ, రీఎగ్జామ్‌ను ఇప్పటికే ప్రకటించిన విధంగా ఓఎంఆర్ విధానంలోనే కొనసాగించాలని ఆదేశించింది. పరీక్షా వ్యవస్థలో విస్తృత సంస్కరణలు అవసరమని కోర్టు అంగీకరించినప్పటికీ, వాటిని అమలు చేయడానికి సమగ్ర విధానపరమైన పరిశీలన అవసరమని పేర్కొంది. ఈ కేసులో నీట్ పరీక్షా విధాన మార్పులపై సుదీర్ఘ విచారణను వేసవి సెలవుల అనంతరం చేపట్టాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. దీంతో విద్యార్థులు, పరీక్షా వ్యవస్థపై దీర్ఘకాల ప్రభావం చూపే సంస్కరణలపై విస్తృతంగా చర్చ జరగనుంది.

# సుప్రీంకోర్టులో ఐదుగురు కొత్త న్యాయమూర్తుల నియామకం..

ఢిల్లీ, న్యూస్‌వార్ ప్రతినిధి

దేశ అత్యున్నత న్యాయస్థానంలో ఐదుగురు కొత్త న్యాయమూర్తులను నియమించినట్టు కేంద్ర న్యాయ శాఖ ప్రకటించింది. ఇటీవల భారత ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని సుప్రీం కోర్టు కొలీజియం సిఫార్సు చేసిన పేర్లకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడంతో ఈ నియామకాలు ఖరారయ్యాయి. నూతనంగా బాధ్యతలు చేపట్టనున్న వారిలో నలుగురు వివిధ రాష్ట్రాల హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు కాగా, మరొకరు సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది.కేంద్ర న్యాయశాఖ విడుదల చేసిన అధికారిక జాబితా ప్రకారం . సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి పొందిన వారిలో జస్టిస్ చంద్రశేఖర్ (బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి), జస్టిస్ షీల్ నాగు (పంజాబ్, హరియాణా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి), జస్టిస్ సంజీవ్ సచ్‌దేవ్ (మధ్యప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి), జస్టిస్ అరుణ్ పల్లి (జమ్మూ కశ్మీర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి), సుప్రీం కోర్టుకు చెందిన ప్రముఖ సీనియర్ మహిళా న్యాయవాది వి. మోహన ఉన్నారు.

# కొత్త పార్టీ యోచనలో అన్నామలై..!

చెన్నై:

మాజీ ఐపీఎస్ అధికారి, తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు కె.అన్నామలై రాజకీయంగా కీలక నిర్ణయం తీసుకోన్నారంటూ ప్రచారం జరుగుతోంది. బీజేపీలో తన రాజకీయ భవిష్యత్తు విషయంలో ఆయన కొంతకాలంగా ఆలోచన చేస్తున్నారని చెబుతున్నారు. ఇందులో భాగంగా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌ను కలుసుకునేందుకు ఆపాయింట్‌మెంట్ కోరారని, జూన్ 3వ తేదీ లోపు అన్నామలై ఒక కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని ఆయన సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. దీంతో అన్నామలై ఎలాంటి నిర్ణయం తీసుకోనున్నారనే దానిపై రాజకీయ వర్గాలు, సామాజిక మాధ్యమాల్లో విస్తృత చర్చ జరుగుతోంది.

త్రిభాషా విధానానికి వ్యతిరేకం

మోదీ ప్రభుత్వం త్రిభాషా విధానంతో అన్నామలై విభేదిస్తున్నారు. ఈ మేరకు బహిరంగంగానే ఆయన ఇటీవల ఒక ట్వీట్ చేశారు. అప్పటి నుంచి ఆయన పార్టీలో కొనసాగే విషయంలో అసంతృప్తితో ఉన్నట్టు ప్రచారం తీవ్రమైంది. సోషల్ మీడియాలో చురుకుగా ఉంటే ఆయన సైతం ఈ ప్రచారాన్ని ఖండించ లేదు. దీంతో అన్నామలైపై వస్తున్న ఊహాగానాల్లో ఎంతో కొంత విషయం లేకపోలేదని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

కొత్త పార్టీ యోచనలో...

మరోవైపు, అన్నామలై కొత్త పార్టీ పెట్టే యోచనలో ఉన్నారంటూ ఒక వార్తా కథనం వెలువడింది. 'మక్కల్ శక్తి ఇయకమ్మ' అనే పేరుతో పార్టీ ఉంటుందని ఆ కథనం పేర్కొంది. అయితే దీనిపై అధికారిక ధ్రువీకరణ మాత్రం లేదు. 2021 నుంచి 2025 వరకూ బీజేపీ తమిళనాడు అధ్యక్షుడిగా ఉన్న అన్నామలై అట్టడుగు స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు గట్టి ప్రయత్నాలు చేశారు. తద్వారా పార్టీలో ప్రముఖ నేతగా పేరు తెచ్చుకున్నారు. అయితే ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకేతో బీజేపీ పొత్తు పెట్టుకోవడంతో ఆయన అసంతృప్తికి గురయ్యారు. పార్టీ టిక్కెట్‌ను కూడా నిరాకరించి ప్రచారానికే పరిమితమయ్యారు. ప్రచారంలోనూ తనను పార్టీ దాదాపు దూరంగా ఉంచిందనే అసంతృప్తితో ఉన్నారనే ప్రచారం కూడా జరిగింది. ఈ క్రమంలో పార్టీ జాతీయ అధ్యక్షుడి అపాయింట్‌మెంట్ కోరడంతో జూన్ 3వ తేదీలోగా ఏదో ఒక కీలక నిర్ణయాన్ని అన్నామలై ప్రకటిస్తారనే ప్రచారం మరింత ఊపందుకుంది.

# నిరసనలకు సిద్ధం కండి..

**నేను వస్తున్నా: కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు**

ఇంటర్నెట్ డెస్క్: న్యూస్‌వార్ ప్రతినిధి

తాను జూన్ 6న భారత్‌కు రానున్నట్టు కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే సోమ వారం తెలిపారు. పరీక్ష నిర్వహణ లోపాల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో శాంతియుత నిరసన కార్యక్రమం చేపడతానని తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఒక వీడియో రిలీజ్ చేశారు. ఢిల్లీలో చేపట్టనున్న ఈ నిరసనలో విద్యార్థులు, తన మద్దతుదారులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.'మనందరం ఏకమయ్యేందుకు టైమ్ వచ్చింది. రాజ్యాంగం చూపించిన దారిలో ముందుకు సాగుతూ శాంతియుత మార్గంలో గొంతెత్తాలి. కేంద్ర మంత్రి రాజీనామా చేయాలి. కలిసికట్టుగా ముందడుగు వేస్తే వాళ్లు మన మాట వినకతప్పదు' అని చెప్పారు.'జూన్ 6న ఢిల్లీకి వద్దామని అనుకుంటున్నాను. ఎయిర్‌పోర్టుకు మీరం దరూ రావాలి. అక్కడి నుంచి మనం పార్లమెంటు స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి శాంతియుత నిరసన కార్యక్రమం కోసం అనుమతి తీసుకుందాం. జంతర్‌మంతర్ వద్ద ఈ నిరసన కార్యక్రమం చేపడదాము' అని చెప్పారు. పరీక్ష నిర్వహణలో లోపాలు, అవాంతరాల కారణంగా విద్యార్థులు ఆందోళనలో కూరుకుపోయారని అభిజీత్ అన్నారు. ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు.

# తెలంగాణలో పవన్ కళ్యాణ్ సభ పెట్టుకోవచ్చు: యెన్నెం శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటై 12 ఏళ్లు అయిన తర్వాత తెలుగు రాష్ట్రాల మధ్య వైషమ్యాలు రెచ్చగొడుతోందంటూ బీఆర్ఎస్ పార్టీపై ప్రభుత్వ విప్ యెన్నెం శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. తెలంగాణలో సభ పెట్టుకో వచ్చున్నారు. అయితే తెలంగాణను కించపరిస్తే మాత్రం ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో యెన్నెం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. మొన్నటి వరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్‌తో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. చెట్టాపట్టాలు వేసుకున్నారని గుర్తు చేశారు. అలాంటి కేసీఆర్ ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వైఎస్ జగన్ వ్యతిరేకులను ఓడించేందుకు కేసీఆర్ అన్ని విధాల సహాయం చేశారని ఆరోపించారు.గత ఎన్నికల్లో తెలంగాణలో కూటమి పోటీ చేసిందని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో కూటమి వచ్చినా ఇంకెవరు వచ్చినా తెలంగాణలో వచ్చేది తమ ప్రభుత్వమే అని ఆయన జోస్యం చెప్పారు. ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహాలు ఏర్పాటు చేయ లేదా? అంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్ కుమారుడు కేటీఆర్‌కు ఎన్టీఆర్ పేరు పెట్టారని గుర్తు చేశారు. అలాంటి వాళ్లు ఇప్పుడు రాజకీయం చేస్తున్నారని బీఆర్ఎస్ నేతల తీరును ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఎండగట్టారు.

# రాజకీయాల్లోకి ఎందుకు వచ్చానా.. అనిపిస్తోంది: ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

హైదరాబాద్:

సీఎల్పీ మీడియా హాల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన ఫోన్ మాత్రమే కాకుండా తన తల్లి, భార్య ఫోన్ నంబర్లను కూడా ట్యాప్ చేసినట్లు ఆరోపించారు. 'మీ భర్తతో మాట్లాడే విషయాలను వేరే వాళ్లు వింటే మీకు ఎలా ఉంటుంది?' అంటూ ఆయన ప్రశ్నించారు. తన తల్లి పెద్ద రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి అని పేర్కొన్న ఆయన.. కుటుంబ సభ్యుల వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడం బాధాకరమని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తమ కుటుంబ జీవితంపై తీవ్ర ప్రభావం చూపిందని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తెలిపారు. 'ఇంటికి వెళ్తే మా భార్య నన్ను తిడుతోంది. నీ వల్ల నా ఫోన్ కూడా ట్యాప్ చేశారని నా భార్య అడిగితే ఏం చెప్పలేకపో తున్నా' అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాల్లోకి రావడం వల్లే ఇలాంటి పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. 'బిజినెస్ చేసుకుంటూ ఉంటే బాగుండేది. రాజకీయాల్లోకి ఎందుకు వచ్చానా అని ఇప్పుడు ఆలోచిస్తున్నా' అని వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బాధ్యులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పకుండా చర్యలు చేపడతారనే నమ్మకం ఉందని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్లలో రేవంత్ సర్కార్ విఫలం: రాంచందర్‌రావు

ఢిల్లీ, న్యూస్‌వార్ ప్రతినిధి

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రైస్ మిల్లర్లతో కుమ్మక్కైందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు విమర్శించారు. చివరి గింజ వరకు ధాన్యం కొం టానని సీఎం చెప్పారని.. మరి ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. వడ్లను కేంద్రం ఎప్పుడు కొనదని.. ఆయా రాష్ట్రాలు కొన్న దానికి మాత్రమే రీయింబర్స్‌మెంట్ చేస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం వల్లే తెలంగాణలో ఈ పరిస్థితి వచ్చిందని చెప్పారు. ధాన్యం రోడ్లపై కుప్పలు కుప్పలుగా పడి ఉందని అన్నారు. బీజేపీ ఆందోళనతో రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చిందని తెలిపారు. ఈరోజు (సోమవారం) ఢిల్లీ వేదికగా రాంచందర్‌రావు మీడియాతో మాట్లాడారు.

**కాంగ్రెస్ సర్కార్ విఫలం..**

ధాన్యం కొనుగోళ్లు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని రాంచందర్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఎంత పంట పడిందనే సమాచారం కేంద్రానికి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రైతుల వద్ద ఉన్న పంటను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దునిద్ర పోవడంతోనే ధాన్యం కొనుగోళ్ల సమస్యలు వచ్చాయని విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లపై బీజేపీ పోరాటంతోనే ఆయా కొనుగోలు కేంద్రాలకు లారీలను రేవంత్ ప్రభుత్వం పంపుతోందని చెప్పారు. తెలంగాణ నుంచి కేంద్ర కమిటీలోకి ఎవరు వెళ్తారనే విషయంపై కేంద్ర హైకమాండ్ ఓ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

**ఢిల్లీలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తాం..**

రేపు ఢిల్లీలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తామని రాం చందర్‌రావు తెలిపారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సహా బీజేపీ జాతీయ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొంటారని చెప్పారు. తెలంగాణ, కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే దిశగా తమ పార్టీ జాతీయ నాయకత్వం కార్యాచరణ రూపొందిస్తుందని తెలిపారు. తెలంగాణపై బీజేపీ జాతీయ నాయకత్వం దృష్టి సారించిందని అన్నారు. బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌పై పెట్టిన పోస్టర్లకు.. పార్టీలో గ్రూప్ తగాదాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. బీజేపీలో అంతర్గత కలహాలు సృష్టించాలనే ఈటలపై ఎవరో పోస్టర్లు పెట్టారని మండిపడ్డారు. పోస్టర్లు పెట్టిన వారిపై పార్టీపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే ఈ విషయంపై డీజీపీ, కమిషనర్‌కి ఫిర్యాదు చేశామని రాంచందర్‌రావు పేర్కొన్నారు.

# ఆంధ్రా నాయకులతోనే పంచాయితీ.. కవిత సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

మలి దశ తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలు చేశామని తెలంగాణ రక్షణ సేన(టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 'ఆంధ్రా, తెలంగాణ ప్రజల మధ్య ఎలాంటి విభేదాలు లేవు... ఆంధ్రా రాజకీయ నాయకులతోనే మన పంచాయితీ. ఆంధ్రా రాజకీయ నాయకుల ఏజెంట్ ఇక్కడ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఎక్కడ పడితే అక్కడ ఆంధ్రా వాళ్ల విగ్రహాలు పెడుతున్నారు. తెలంగాణపై ఏది పడితే అది మాట్లాడుతున్నారు.. దాని వెనుక కుట్ర ఉంది' అని ఆరోపించారు.తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవాలని కవిత అన్నారు. 'మేం అధికారంలోకి ఖచ్చితంగా వస్తాం. ఇక్కడ ఉన్న విగ్రహాలు కూల్చుతాం. తెలంగాణలో సెటిలర్స్ అంతా మావాళ్లే. రావచ్చు.. పోవచ్చు.. రొయ్యలు అమ్ముకోవచ్చు.. షూటింగ్‌లు చేసుకొని పోవచ్చు. సెక్రటేరియట్‌లో ఏపీ నాయకులు గంటె తిప్పుతామంటే ఊరుకోం. మేము టీఆర్ఎస్ 2.0 అని గుర్తు పెట్టుకోండి. మా విధానాల్లో వేలు పెడతాం.. మా అస్తిత్వాన్ని దెబ్బకొడతామంటే ఊరుకునేది లేదు' అని కవిత హెచ్చరించారు.



న్యూస్ వార్ వార్తా పత్రిక

# సంపాదకీయం...

# 'బొద్దింక' రాజ్యం వస్తే రావచ్చునా?

కాక్‌రోచ్ జనతా పార్టీ' కి వస్తున్న నమ్మశక్యంకాని ఆదరణను చూసి ఆ 'పార్టీ' అధికారానికి రావచ్చునా అనే చర్చమొదలైంది. 'పార్టీ' అనే పదాన్ని కొటేషన్స్‌లో పెట్టటం ఎందుకంటే ఆ వేదిక ఒక పార్టీ గుర్తింపుకోసం ఇంకా రిజిస్టర్ అయినా చేసుకోలేదు. చేసుకోగలము అని అయినా దానిని ఒక వేదికగా ప్రకటించిన అభిజిత్ దిప్కే ఇంతవరకు నిర్ధారణగా చెప్పలేదు. అయినా కేవలం పక్షం రోజులలో సుమారు రెండున్నర కోట్లమంది ఫాలోవర్లూ, 'ఫాలోవర్ల' శ్రేణిలోకి రాని మరికొన్ని కోట్లమంది 'వ్యూయర్లు', ప్రపంచవ్యాప్తంగా వార్తలు, వ్యాఖ్యలు, ఇంటర్వ్యూలు, అభిజిత్ వద్దని స్పష్టంగా చెప్పినా వేర్వేరు అంశాలపై అనేక చోట్ల యువతరం కాక్‌రోచ్ పేరిట నిరసన ప్రదర్శనలు, ఈ వెల్లువనంతా చూసి కలవరపడిన కేంద్ర ప్రభుత్వం 'జాతీయ భద్రత' పేరిట 'కాక్‌రోచ్' సైట్లపై నిషేధం విధించటం. జెన్ జీ ఉద్యమాలు గత రెండేళ్ల కాలంలో అరడజను దేశాలో జరిగాయి. వాటి ప్రేరణతో లేదా ప్రత్యక్ష ప్రమేయంతో శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌లలో ప్రభుత్వాలు మారిపోయాయి. 2010 11 నాటి అరబ్ స్ప్రింగ్ కన్న ఈసారి యువతరం నిరసనోద్యమాలు మరింత నిర్దిష్టమైన ఫలితాలను సాధించాయి. కొందరు మొన్నటి తమిళనాడు అసెంబ్లీ ఫలితాలను కూడా జెన్ జీ తిరుగుబాట్లతో పోల్చుతున్నారు. ఇప్పుడు 'కాక్‌రోచ్' రాజ్యం' వస్తే రావచ్చునా అని వినిపిస్తున్న ప్రశ్నల నేపథ్యంలో ఈ పరిణామాలన్నీ ఉన్నాయి. ఇవి ఇంత తక్కువ కాలంలో ఇంత వేగంగా, ఇంత విస్తృతంగా, ఇంత భావోద్వేగపూరితంగా కనిపిస్తున్నాయంటే తప్పకుండా లోతైన కారణాలు ఉండి ఉండాలి. ఇప్పటికే పరిశీలకులు ప్రస్తావిస్తున్నట్లు, ప్రస్తుత ప్రభుత్వం పట్లనే గాక, ప్రస్తుత వ్యవస్థ పట్ల కూడా ఎంతో నిరసన పేరుకుపోయి ఉంటే తప్ప ఈ విధమైన పరిణామాలు చోటుచేసుకోవు. దిప్కే 'కాక్‌రోచ్ జనతా పార్టీ' ని ప్రకటించటానికి కారణం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సాధారణ ధోరణిలో చేసిన ఒక వ్యాఖ్య అన్నది తెలిసిందే. నేపాల్‌ను కేవలం రెండు రోజులలో తలకిందులు చేసిన యువతరం తిరుగుబాటుకు తక్షణ కారణంగా మారింది. వాట్సప్‌లపై నిషేధం. చరిత్రలోకి వెళితే, ఇదే విధంగా చిన్నచిన్న అంశాలే ప్రజల తిరుగుబాట్లకు ప్రతీకలుగా ఎట్లా మారాయో, నా జెఎన్‌యు మిత్రుడు అమిత్ సేన్ గుప్తా తను సంపాదకత్వం వహిస్తున్న 'ఇండిపెండెట్ ఇంక్' పత్రికలో పేర్కొన్నాడు. అవి ఈ విధంగా ఉన్నాయి. గాంధీజీ తన స్వాతంత్ర్యోద్యమానికి ఉప్పును ప్రతీకగా చేసుకుని 1930లో సాగించిన దండి సత్యాగ్రహం వాటిలో ఒకటి. ఫ్రెంచ్ రైతులు తీవ్రమైన ఆకలి బాధను ఎదుర్కొంటూ 'బ్రెడ్' కావాలని కోరుతుండగా క్వీన్ మేరీ 'వాళ్లను కేకులో తిన'మని చెప్పిందని ప్రచారం, బ్రెడ్‌ను ప్రతీకగా చేసుకుంటూ ఫ్రెంచ్ విప్లవానికి (1789) దారి తీసింది. ఇవి చరిత్ర నుంచి రెండు ఉదాహరణలు మాత్రమే. గాజాలో ఇజ్రాయెల్, అమెరికా సహాయంతో సాగిస్తున్న నరమేధానికి వ్యతిరేకంగా నిరసనలు జరుపుతున్న వివిధ దేశాల విద్యార్థులు, యువతీ యువకులు, ఇతరులూ 'పుచ్చపండు'ను ప్రతీకగా చేసుకుంటున్నారు. అరబ్ దేశాలలో ఆ పండు వినియోగం ఎక్కువ. అమిత్ సేన్ గుప్తా, సురేశ్ నౌటియాల్ కలిసి రాసిన ఈ కథనంలో, సత్యసాగర్ గీసిన ఒక కార్టూన్ కూడా ప్రచురితమైంది. అందులో ఒక రాజభవనం బాల్కనీలో క్వీన్ మేరీకి బదులు ప్రధాని మోడీ నిలుచుని ఉంటారు. రాచరికపు దుస్తులు, కిరీటంతో. కింద పేదలు గుంపుగా నిల్చుని చేతులు చాపి హాహాకారాలు చేస్తుంటారు. వారి పక్కన రెండు బొద్దింకలు నిల్చుని ఉంటాయి. మోడీ ఒక చేతిలో చాక్లెట్ బుట్ట పట్టుకుని రెండవ చేతితో వాటిని పేదలపైకి విసురుతూ 'బ్రెడ్డు లేకపోతే మెలోడీ చాక్లెట్లు తినండి' అంటుంటారు. మెలోడీ అనే పేరున్న (మెలానియా, మోడీ పేర్లు కలిపి) చాక్లెట్లను ఆయన ఇటీవల ఇటలీ ప్రధాని మెలోనీకి బహూకరించటంపై భారతదేశంలో విమర్శలు రావటం తెలిసిందే. ఇప్పుడు 'కాక్‌రోచ్' పార్టీ సృష్టించిన వాతావరణంలో ఆ విమర్శలు ఇంకా పెరుగుతున్నాయి. 'కాక్‌రోచ్' పార్టీ ఏర్పాటు వాస్తవానికి తక్కిన దేశాల కన్న భిన్నమైన పరిస్థితులలో ఏర్పడినటువంటిది. తక్కినవి సీరియస్ పరిణామాల మధ్య రాగా, 'కాక్‌రోచ్' సీరియస్ సమస్యల మధ్యే అయినా వ్యంగ్యంగా, హాస్యపూరితంగా, అప్పటికప్పుడు ఉనికిలోకి వచ్చినటువంటిది. ఈ తరహా ఆవిర్భావం మరెక్కడా జరగలేదు. అదే సమయంలో, దానిని ఆవరించి ఉన్న పరిస్థితులు మాత్రం సీరియస్‌వే అయినందున, నీళ్లలో నిప్పువలే మండింది. అధికార పక్షాన్ని, ప్రభుత్వాన్ని, అన్ని పార్టీలను, వ్యవస్థను ఊపివేసింది. దీని నుంచి అర్థం చేసుకోవలసింది ఎంతైనా ఉంది. భారతదేశంలోనే కాదు, ప్రపంచ వ్యాప్తంగా ముఖ్యంగా వర్ధమాన దేశాలలో. ప్రపంచమంతా ఆర్థిక సంస్కరణల వల్ల, పెట్టుబడిదారీ వ్యవస్థల వల్ల, ప్రజాస్వామిక రాజకీయ వ్యవస్థల వల్ల సకల జనరంజకమైన రీతిలో ఎంతో అభివృద్ధి చెందుతున్నదని, పేదరికం క్రమంగా సమసిపోతున్నదని, యువతరం అనేక కొత్త అవకాశాలతో వేగంగా ముందుకుపోతున్నదని మనం వింటున్న మాటలు పూర్తిగా అసత్యమనలేము గాని, అదే సమయంలో దీపం కింద నీడ కూడా చాలానే ఉన్నట్లు ఈ జెన్ జీ ఉద్యమాలు వరుసగా జరుగుతూ నిరూపిస్తున్నాయి లేనట్లయితే మధ్యయుగాల నాటి ఫ్రెంచ్ విప్లవం నుంచి ఇటీవలి సంవత్సరాల శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ తరహా భూకంపాలు ఉత్పాతాన్ని సృష్టించగలవు. ఇప్పుడు మొదట వేసుకున్న ప్రశ్నకు వద్దాము. 'కాక్‌రోచ్ జనతా పార్టీ' అధికారానికి రావచ్చానా? ఇందుకు సమాధానం అవునని గాని, కాదని గాని చెప్పటం తేలిక కాదు. ఇంతటి వెల్లువ కనిపిస్తున్నది గనుక, భారతదేశం ఇంత పెద్దది కాకుండా శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ పరిణామంలో ఉంటే అవకాశం తేలికయేది. ఒకవేళ దేశమంతటా కాకున్నా, ఉద్యమం బలంగా మారిన రాష్ట్రాలలో సాధ్యమా? కాదనలేము. అయితే ఈ అవకాశం కొన్ని అంశాలపై ఆధారపడి ఉంటుంది. పార్టీ మేనిఫెస్టో, నాయకత్వ సమర్థత, పార్టీ నిర్మాణం, చెప్పే మాటల పట్ల నిబద్ధత, ఈ ఆకర్షణ ను ఇదే స్థాయిలో నిలబెట్టుకోవటం, విశ్వసనీయత మరింత పెంచుకోగలగటం, నైతికతలు వంటివి ఈ లక్ష్యానికి ఆధారమవుతాయి. కాకోరోచ్ పార్టీ విషయంలో ఇవన్నీ వేచిచూడవలసిన విషయాలు తప్ప ఇప్పుడెవరూ చెప్పగలిగినవి కావు. మరిన్ని కనుగొనండి బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ జిల్లా వార్తలు టెక్ ట్రెండ్స్ చివరగా చూడవలసిన ముఖ్యమైన విషయాలు కొన్నున్నాయి. 'కాక్‌రోచ్' వేదిక స్థాపకుడు అభిజిత్ దిప్కే లోగడ ఆమ్‌ఆద్మీ పార్టీలో పని చేసినవాడు. దానినిబట్టి సామాజికంగా, రాజకీయంగా నేపథ్యం ఉన్నట్లు భావించాలి. తను బిజెపి, కాంగ్రెస్ వంటి పార్టీల వైపు గాని, మహారాష్ట్రకు చెందినవాడైనా శివసేన వంటి శక్తుల వైపుగాని ఆకర్షితుడు కాలేదు. ఉన్నత విద్య కోసం రెండేళ్ల కిందట అమెరికాకు వెళ్లినా కేవలం తన వ్యక్తిగత సముద్ధరణ కోసం ఆ వలయంలో చిక్కుకోకుండా, ఇప్పటికీ స్వదేశం గురించి, ఇక్కడి మంచిచెడుల గురించి ఆలోచిస్తున్నాడు. అందుకోసం క్రియాశీలంగా ఉండటానికి సంసిద్ధత చూపుతున్నాడు. అనగా 'ఆమ్‌ఆద్మీ' రోజుల నాటి స్ఫూర్తి ఇప్పటికీ నిలిచి ఉంది. అయిదు అంశాలతో కూడిన 'పార్టీ' మేనిఫెస్టోనుబట్టి అర్థమయ్యేవి కొన్నున్నాయి. ప్రధాన న్యాయమూర్తులకు పదవీ విరమణ తర్వాత రాజ్యసభ, గవర్నర్ వంటి పదవులు ఉండవన్నది మొదటి అంశం. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి చేసిన 'బొద్దింకల' వ్యాఖ్య అందుకు తక్షణ కారణమైనా, గతంలో అటువంటి పదవులవల్ల అత్యున్నతమైన న్యాయవ్యవస్థ విశ్వసనీయతను కోల్పోవటం అందులో ప్రతిఫలిస్తున్నది. ప్రభుత్వాలు, పార్టీలు ఎట్లున్నా రాజ్యాంగాన్ని పరిరక్షించవలసిన వ్యవస్థ ఈ విధంగా పతనం కావటమేమిటన్నది అభిజిత్ ప్రశ్న. దీనినే మొదటి అంశం చేయటం తన ధైర్యాన్ని చూపుతున్నది. ఎన్నికల సంఘం బాగా అప్రతిష్టపాలై ఎన్నికల ప్రక్రియకు విశ్వసనీయత లేకుండా చేయటం ఇటీవలి ఎన్నికలలో కనిపిస్తున్నందున, న్యాయబద్ధమైన ఓట్లను తొలగించటం టెర్రరిజానికి తక్కువ కాని చర్యగా పరిగణించి ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు 'ఉపా' చట్టం కింద అరెస్టు చేస్తామనటం రెండవ అంశం కాగా, మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు మూడవది అయింది. మరిన్ని కనుగొనండి ఝూఝూవతీ యాక్సెస్ జాతీయ వార్తలు వార్తల వీడియోలు అదానీ, అంబానీల మీడియా సంస్థల లైసెన్స్‌ల రద్దు, గోదీ మీడియా యాంకర్ల బ్యాంక్ అకౌంట్లపై దర్యాప్తు నాల్గవది కాగా, పార్టీ మారిన ఎంఎల్‌ఎలు, ఎంపిల పోటీపై 20 ఏండ్ల నిషేధం చివరిదిగా ప్రకటించారు. ఈ అంశాలన్నీ కొంత కాలంగా ప్రజలలో ఎటువంటి అభిప్రాయాలను కలిగిస్తున్నాయో తెలిసిందే. ఆ విధంగా అభిజిత్ ఆరోగ్యకరమైన ఆలోచనలకు అద్దం పడుతున్నాయి. ఇంతకూ ఆయన ఈ వేదికను రాజకీయ పార్టీగా రిజిస్టర్ చేయగలడా, అపుడు పూర్తి రూపంలో మేనిఫెస్టో ఎట్లుండవచ్చునన్నది తెలియదు. ప్రస్తుతానికి తను బిజెపి మతతత్వ రాజకీయాలను తరచు విమర్శిస్తున్నాడు. మునుముందు ఏమి చేయాలో సూచించాలని 'ఫాలోవర్లను' కోరుతున్నాడు. కార్యక్రమాన్ని ఆలోచించి నిర్ణయించే వరకు నిరసనలు, తొందరపాటు వద్దని, చిన్నపొరపాటు జరిగినా బదనాం చేసి అణచివేసేందుకు ప్రభుత్వం వేచిచూస్తున్నదని హెచ్చరికలు చెప్తున్నాడు. దీనంతటిని బట్టి అధికారం మాట ఎట్లున్నా మంచి నాయకుడుకాగల లక్షణాలు మాత్రం అభిజిత్‌లో కనిపిస్తున్నాయి.

# తెలుగు రాష్ట్రాల్లో తగ్గని ఎండల తీవ్రత

## ఎల్‌నినోతో ఆలస్యం కానున్న రుతుపవనాలు



హైదరాబాద్,

తెలుగు రాష్ట్రాల్లో ఎండలకు తోడు, వడగాలులు కూడా ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అడపాదడపా కొన్నిచోట్ల ఉరుములతో కూడిన వర్షాలు పడుతున్నా, మొత్తంగా ఎండలు మాత్రం శాంతించడం లేదు. రుతుపవానలు కూడా ఆలస్యం అవుతున్నాయి. పసిఫిక్ మహాసముద్రంలో బలపడుతున్న 'సూపర్ ఎల్‌నినో' ప్రభావంతోజూన్ 1 నుంచి అక్టోబర్ వరకు నైరుతి సీజన్‌లో ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదయ్యే పరిస్థితులు లేవని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలో భిన్నవాతావరణం కొనసాగుతున్నది. తెల్లవారుజామున, రాత్రివేళలో వర్షం కురుస్తుండగా.. మిగతా సమయంలో ఎండలు దంచికొడుతున్నాయి. 17 జిల్లాల్లో 45 డిగ్రీలకుపైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డు అయ్యాయి. మంచిర్యాల జిల్లా తాండూరులో అత్యధికంగా 46.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. పెద్దపల్లి, వరంగల్ జిల్లాల్లో 46.3 డిగ్రీలు, జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, కుమ్రం భీం ఆసిఫాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో 46.2 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలుగు రాష్ట్రాల్లో వర్షపాతం కొద్దిగా ఆశించినస్థాయిలో ఉన్నప్పటికీ దేశంలోని ఇతర ప్రాంతాల్లో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఇది దేశవ్యాప్తంగా రుతుపవనాల విస్తరణపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉన్నట్టు వెల్లడించింది. వాతావరణంలో నెలకొన్న ఈ అనిశ్చితి దృష్ట్యా నీటిని పొదుపుగా వాడుకొంటూ, పంటల ప్రణాళికలను రూపొందించు కోవాలని వాతావరణ నిపుణులు హెచ్చరించారు. 2026 నైరుతి రుతుపవనాల కాలానికి సంబంధించిన తుది దీర్ఘకాలిక వాతావరణ అంచనాలను భారత వాతావరణ శాఖ విడుదల చేసింది. ఈ సీజన్‌లో తెలంగాణలో సాధారణం, అంతకంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్టు తెలిపింది. ముఖ్యంగా హైదరాబాద్‌తోపాటు మధ్య తెలంగాణ ప్రాంతంలో భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్టు వెల్లడించింది. ఈ వర్షాలు భూగర్భ జలవనరుల పునరుద్ధరణకు ఎంతో ఉపయోగపడుతాయని వివరించింది. సంవత్సరం వానకాలం ఎల్‌నినో ప్రభావంతో 2018 మాదిరిగానే ఉంటుందని వాతావరణ నిపుణులు వెల్లడించారు. తక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. 2025 సంవత్సరం మాదిరి వర్షాలను ఆశించవద్దని తెలంగాణ వెదర్‌మ్యాన్ సూచించారు. జూన్, జూలై నెలల్లో సాధారణ వర్షాలు ఉంటాయని, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో సాధారణంకంటే తక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని అంచనా వేశారు. అయినప్పటికీ.. 2014-15లా సాధారణ వర్షపాతం 905.4 మి.మీ. కురువాల్సి ఉండగా కేవలం 562.1 మి.మీ. కురిసినంత తీవ్రంగా ఉండకపోవచ్చని తెలిపారు. గత 5-6 సంవత్సరాలతో పోలిస్తే ఈ సంవత్సరం రుతుపవన వర్షాలు తక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ ఏడాది దక్షిణ, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్షాల లోటు తీవ్రంగా ఉంటుందని, మధ్య తెలంగాణలో మంచి వర్షాలు కురుస్తాయని అంచనా వేశారు. ఈ ఏడాది రెండో వారంలో రాష్ట్రంలో నైరుతి రుతుపవనాల ఆరంభం ఉంటుందని చెప్పారు.

# సాగునీటి ప్రాజెక్టులకు టిడిపి పెద్దపీట

## ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు వరకు సాగునీటికి ప్రాధాన్యం

## నదుల అనుసంధానంపై మహానాడులో నిమ్మల వెల్లడి

అమరావతి

సాగునీటి ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు దూరదృష్టి అమోఘమని మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు. నీటిపారుదల అభివృద్ధికి టీడీపీ ప్రభుత్వాలే పునాది వేశాయని పేర్కొన్నారు. జలం ఉన్న చోటే నాగరికత అభివృద్ధి చెందిందని తెలిపారు. మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో జరిగిన మహానాడులో 'నీటిపారుదల అభివృద్ధి - నదుల అనుసంధానం'పై మంత్రి నిమ్మల మాట్లాడారు. పల్లెల నుంచి పట్టణాల నుంచి.. మహానగరాలుగా అభివృద్ధి చెందిన పరిస్థితి ఉందని చెప్పుకొచ్చారు. ఈ సత్యాన్ని గ్రహించే.. అనాడు మాజీ సీఎం ఎన్టీఆర్ దగ్గర నుంచి.. నేటి చంద్రబాబు వరకు సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ఇరిగేషన్ శాఖ గురించి మాట్లాడాల్సి వస్తే.. తెలుగుదేశం పార్టీకి ముందు.. ఆ తర్వాత అనే విధంగా ఉందని మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. జగన్ హయాంలో ఇరిగేషన్ శాఖను నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. రూ.18 వేల కోట్ల అప్పులు మిగిల్చారని మండిపడ్డారు. హంద్రీనీవా రాయలసీమ జీవనాడి అని.. అలాంటి హంద్రీనీవా గత ఐదేళ్లలో ఒక్క అడుగు కూడా ముందుకు సాగలేదని అన్నారు. 2024లో కూటమి ప్రభుత్వం




అధికారంలోకి వచ్చిన తర్వాత ఫేజ్?1ను పూర్తి చేసి.. 727 కిలోమీటర్లకు సీఎం చంద్రబాబు కృష్ణ జలాలను తీసుకువెళ్లారని ప్రస్తావించారు. తుంగభద్ర ప్రాజెక్టు గేట్లు ప్రమాదభరితంగా ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తే.. గొడ్డలిపార్టీ కనీసం పట్టించుకోలేదని మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. 2024లో తుంగభద్ర ప్రాజెక్టులోని 19వ గేటు కొట్టుకుపోతే కర్ణాటక ప్రభుత్వం కూడా ఏం చేయలేక పోయిందని చెప్పారు. సీఎం చంద్రబాబు అప్పటికప్పుడు జలాశయాల ఇంజినీరింగ్ నిపుణుడు కన్నయ్యనాయుడుకి ఫోన్ చేశారని వివరించారు. వరద కొనసాగుతుండగానే గేటు పునర్నిర్మాణం చేసి 80 టీసీఎంల నీటిని సముద్రం పాలు కాకుండా చూశారని అన్నారు. రాయలసీమ బిడ్డనని చెప్పుకుంటున్న వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అదే రాయలసీమకు ఎందుకు గొడ్డలి పోటు వేశారో సమాధానం చెప్పాలని మంత్రి నిమ్మల రామానాయుడు ప్రశ్నించారు.

# ఉంగాండా మహిళలో ఎబోలా లక్షనాలు

## బెంగళూరుకు చేరుకున్న వెంటనే పరీక్షలు

## ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స

బెంగళూరు

ఆఫ్రికా దేశాల్లో వేగంగా వ్యాపిస్తోన్న ఎబోలాపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు నెలకొన్న క్రమంలో బెంగళూరులో ఉగాండాకు చెందిన మహిళకు ఈ వ్యాధి లక్షణాలు కన్పించాయి. దీంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆ మహిళ (28) ఈనెల 23న ఉగాండా నుంచి కెంపెగౌడ విమానాశ్రయంలో దిగారు. ఎబోలా ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు అధికారులు స్క్రీనింగ్ నిర్వహిస్తున్న క్రమంలో ఆ మహిళలో ఈ వ్యాధికి సంబంధించి తేలికపాటి లక్షణాలను గుర్తించారు. దీంతో ముందుజాగ్రత్త చర్యగా ఆమెను వెంటనే ఆస్పత్రికి తరలించారు. ఆమె శాంపిల్స్ సేకరించి, పరీక్షల కోసం పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపించారు. రెండు రోజుల్లో వీటి ఫలితాలు వెలువడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా.. ప్రస్తుతం ఆ మహిళ ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. కర్ణాటక ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి రిత్విక్ రంజన్‌పాండే దీనిపై మాట్లాడారు. ప్రస్తుతం ఆ మహిళ వైద్యాధికారుల పర్యవేక్షణలో ఉందన్నారు. ఆమెలో కన్పించిన లక్షణాలు ఎబోలాకు సంబంధించినవేనా.. కాదా అనే విషయంపై స్పష్టత ఇవ్వలేమన్నారు. ఈ సందర్భంగా సదరు మహిళలో ఒళ్లునొప్పులు, అలసట వంటి లక్షణాలను ఎయిర్‌పోర్టు సిబ్బంది గుర్తించారు. వెంటనే ఆమెను బెంగళూరు ఇందిరానగర్‌లోని ప్రభుత్వ అంటువ్యాధుల ఆస్పత్రికి తరలించి ఐసోలేట్ చేశారు. మహిళకు ఇప్పటివరకు ఎబోలా వ్యాధి నిర్ధారణ కానప్పటికీ ఆస్పత్రి సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. ఎబోలా నిర్ధారించేందుకు పరీక్ష నమూనాలను పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (ఔఎ÷ఎ)కి తరలించారు. కాగా, మరో రెండు రోజుల్లో ఫలితాలు




వెలువడే అవకాశం ఉంది. మరోవైపు భారతదేశంలో ఎబోలా వైరస్ వ్యాధి కేసులు నమోదు కాలేదని, ప్రయాణికురాలి పరిస్థితి నిలకడగానే ఉందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. 'ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాల్లో ఇటీవల ఎబోలా వైరస్ వ్యాప్తి చెందిన దృష్ట్యా భారత ప్రభుత్వం పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తోంది' ఓ ప్రకటనలో పేర్కొంది.

న్యూస్ వార్
వార్తా పత్రిక

# నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం' : మంత్రి శ్రీధర్ బాబు



## రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు మంజూరు పత్రాలను అందజేశారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లాకాటారం మండల కేంద్రంలోని బిఎల్ఎన్ గార్డెన్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కాటారం, మల్హార్, మహాదేవపూర్, మహా ముత్తారం మండలాలకు చెందిన రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుని సోమవారం పెద్ద ఎత్తున నాలుగు మండలాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించడం జరుగుతుందని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరుగుతుందని ప్రజలు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. మంజూరైన లబ్ధిదారులు 45 రోజులలోగా ఇంటి నిర్మాణం పూర్తి చేయాలన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..గత ప్రభుత్వ పాలనలో అర్హులకు లబ్ధి జరగలేదని ఈ ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సన్న బియ్యం, అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తూ ఎన్నికల హామీలో భాగంగా ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామన్నారు. రైతులకు వ్యవసాయ అవసరాలకు సరిపడ ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. ఒక సంవత్సరంలో 20 వేల కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలను మహిళలకు అందించామని తెలిపారు. మహిళలను బస్సులకు అధిపతులు చేయాలని ముఖ్యమంత్రి యోచిస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు 45 రోజులలోగా ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు.మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా...మూడు విడుదల లబ్దిదారుల అకౌంట్లో డబ్బు జమవుతుందని పూర్తి పారదర్శకంగా 360డిగ్రీలలో ఏఐ టెక్నాలజీ ద్వారా లబ్ధిదారుల విచారణ ఎంపిక ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. ఇందిర మహిళల లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాల అందజేసి నిర్మాణం పూర్తి చేసేలా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని లబ్ధిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ రోజు మొదటి విడతలో నిర్మాణాలు జరిపిన ఇందిరమ్మ ఇళ్లను మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, ఆర్డిఓ రవీందర్, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాశ్ రెడ్డి, ఉపాధి హామి పథకం రాష్ట్ర సభ్యులు దండు రమేష్, గ్రంథాలయ చైర్మన్ రాజబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల సమ్మయ్య, పిఏసిఎస్ చైర్మన్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ వైపు విజయ్ భార్య..?

## తమిళనాడు రాజకీయాల్లో హాటాపిక్

తమిళగ వెట్రి కళగం' అధినేత, ముఖ్యమంత్రి విజయ్ మాజీ భార్య సంగీత సోర్ణలింగం బీజేపీలో చేరబోతున్నారనే ఊహాగానాలు రాజకీయ వర్గాల్లో విస్తృతంగా చక్కర్లు కొడుతున్నాయి.తమిళనాడు రాజకీయాల్లో సరికొత్త వ్యూహాలు చర్చనీయాంశంగా మారాయి. తమిళగ వెట్రి కళగం అధినేత, ముఖ్యమంత్రి విజయ్ భార్య సంగీత సోర్జలింగం బీజేపీలోచేరబోతున్నారనే ఊహాగానాలు రాజకీయ వర్గాల్లో విస్తృతంగా చక్కర్లు




కొడుతున్నాయి. విజయ్కు రాజకీయంగా చెక్ పెట్టే వ్యూహంలో భాగంగానే ఈ ఆహ్వానం అందుతున్నట్లు ప్రచారం సాగుతోంది.

### తెరవెనుక బీజేపీ వ్యూహాత్మక అడుగులు

రాజకీయ విశ్లేషకుల కథనం ప్రకారం, విజయ్ ఎదుగుదలకు కౌంటర్ ఇచ్చేందుకు బీజేపీ నాయకత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే సంగీతను పార్టీలోకి తీసుకురావడానికి రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం బీజేపీలో ఉన్న ఓ ప్రముఖ నటి, సీనియర్ నాయకురాలు ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, సంగీతను ఒప్పించేందుకు తెరవెనుక తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని రాజకీయ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది.

### దూరంగా ఉంటున్న కుటుంబం..

గత కొన్నేళ్లుగా విజయ్, సంగీత మధ్య విభేదాలు ఉన్న విషయం తెలిసిందే. వీరిద్దరి విడాకుల వ్యవహారం కేసు కోర్టులో నడుస్తోంది. లండన్లో స్థిరపడిన శ్రీలంక తమిళ వ్యాపార కుటుంబానికి చెందిన సంగీత, 1999లో విజయ్ను వివాహం చేసుకున్నారు. అయితే, ఇటీవల కాలంలో విజయ్కు సంబంధించిన కీలక పబ్లిక్ ఈవెంట్స్, రాజకీయ కార్యక్రమాల్లో వారి పిల్లలు సైతం కనిపించకపోవడం ఈ తాజా రాజకీయ ఊహాగానాలకు మరింత బలాన్ని చేకూర్చింది.

### అధికారిక స్పష్టత లేదు.

ఈ ప్రచారంపై అటు సంగీత వైపు నుంచి గానీ, ఇటు బీజేపీ అధిష్టానం నుంచి గానీ ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. విజయ్ రాజకీయ ప్రాభవాన్ని, ఆయనకున్న ప్రజాదరణను ఒత్తిడికి గురిచేసేందుకే ప్రత్యర్థి వర్గాలు ఈ తరహా వ్యూహాన్ని తెరపైకి తెచ్చి ఉంటాయని కొందరు విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఒకవేళ విజయ్కు అత్యంత సన్నిహితంగా ఉన్న వ్యక్తి ప్రత్యర్థి పార్టీలో చేరితే, అది తమిళనాడు రాజకీయాల్లో సరి కొత్త చర్చ కు దారితీస్తుందని తమిళ ప్రజలు భావిస్తున్నారు.

# న్యూఢిల్లీలో 13వ బ్రిక్స్ పట్టణీకరణ సదస్సు: కేంద్ర మంత్రి మనోహర్ లాల్ వెల్లడి




దేశ రాజధాని న్యూఢిల్లీలో జూన్ 11, 12 తేదీల్లో ప్రతిష్టాత్మకమైన 13వ బ్రిక్స్ పట్టణీకరణ ఫోరమ్ సదస్సు జరగనుంది. ఈ సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇస్తోందని కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ సోమవారం జరిగిన ఒక విలేకరుల సమావేశంలో అధికారికంగా ప్రకటించారు.ఈ ఏడాది 'ప్రజల కోసమే నగరాలు: సమగ్ర మరియు స్థిరమైన పట్టణ భవిష్యత్తు కోసం బ్రిక్స్ సహకారం' అనే ప్రధాన ఇతివృత్తంతో ఈ సదస్సును నిర్వహించనున్నారు. నగరాల ప్రణాళిక, పాలన మరియు అభివృద్ధిలో ప్రజలకే ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలనే భారత విధానాన్ని ఈ ఇతివృత్తం ప్రతిబింబిస్తోందని కేంద్ర మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. 2026లో బ్రిక్స్ దేశాల అధ్యక్ష బాధ్యతలను భారత్ నిర్వహిస్తోందని, ప్రధానమంత్రి 'మానవత్వమే ప్రథమం' అనే దార్శనికతకు అనుగుణంగా ఈ మంత్రిత్వ స్థాయి సదస్సు జరుగుతుందని ఆయన తెలిపారు.భారత్ ఈ పట్టణీకరణ ఫోరమ్ సదస్సుకు ఆతిథ్యం ఇవ్వడం ఇది నాలుగోసారి. అంతకుముందు 2013లో మొదటిసారిగా న్యూఢిల్లీలో ఈ సదస్సు జరిగింది. ఆ తర్వాత 2016లో విశాఖపట్నంలో స్మార్ట్ సిటీలు, స్థిరమైన పట్టణాభి వృద్ధిపై, 2021లో వర్చువల్ విధానంలో భారత్ ఈ సదస్సులను విజయవంతంగా నిర్వహించింది. బ్రిక్స్ కూటమి దేశాల మధ్య పట్టణ విధానాలపై అనుభవాలను పంచుకోవడానికి, ఉమ్మడి ప్రాధాన్యతలను గుర్తించడానికి ఈ ఫోరమ్ ఒక ఉత్తమ వేదికగా ఉపయోగపడుతోంది.ప్రస్తుతం అనేక బ్రిక్స్ దేశాలు వేగవంతమైన పట్టణీకరణను ఎదుర్కొంటున్నాయని గృహనిర్మాణం, రవాణా, వాతావరణ మార్పులు, పురపాలక సంస్థల సామర్థ్యం మరియు నిధుల కొరత వంటి ఉమ్మడి సవాళ్లను అధిగమించడానికి ఈ సదస్సు ఎంతగానో తోడ్పడుతుందని మంత్రి వివరించారు. ఈ రెండు రోజుల సదస్సులో సమగ్ర పట్టణాభివృద్ధి, వాతావరణ మార్పులను తట్టుకునే మౌలిక సదుపాయాలు, బలమైన పురపాలక సంస్థలు, డిజిటల్ ఆవిష్కరణలపై ప్రత్యేకంగా చర్చించనున్నారు.ఈ సదస్సుకు బ్రిక్స్ కూటమిలోని మొత్తం పదకొండు సభ్య దేశాల మంత్రులు, ఉన్నతాధికారులు, విధాన నిర్ణేతలు మరియు నిపుణులు హాజరుకానున్నారు. మొదటి రోజు ప్రారంభ సమావేశంతో పాటు ఉమ్మడి ప్రాధాన్యతలపై ఉన్నత స్థాయి చర్చలు జరుగుతాయి. అలాగే ప్రతినిధులకు దిల్లీలోని కొన్ని ముఖ్యమైన పట్టణ పరివర్తన ప్రాజెక్టులను క్షేత్రస్థాయిలో చూపించనున్నారు. రెండవ రోజు వివిధ అంశాలపై ప్యానెల్ చర్చలు, దేశాల మధ్య ద్వైపాక్షిక చర్చలు జరగనున్నాయి. బ్రిక్స్ కుటుంబానికి చెందిన ప్రతినిధులందరికీ స్వాగతం పలకడానికి భారత్ సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ తెలిపారు.

# చెన్నూరు రిజర్వాయర్ పనులను వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోని చెన్నూరు రిజర్వాయర్ వద్ద కొనసాగుతున్న అభివృద్ధి పనులను పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి సోమవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. రిజర్వాయర్ పరిసర ప్రాంతాలను సందర్శించిన ఆమె, అక్కడ జరుగుతున్న పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులను, సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రిజర్వాయర్ పనుల నాణ్యత, పని వేగంపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే, అక్కడికక్కడే సంబంధిత ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రైతులకు సాగునీటి అవసరాలు, స్థానిక ప్రజలకు తాగునీటి సౌకర్యాలు సమయానికి అందేలా చూడాలని, పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా త్వరగా పూర్తి చేయాలని సూచించారు.అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం చేపడుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమం అనుకున్న సమయానికి పూర్తి కావాలని, పనుల విషయంలో ఎక్కడా రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. చెన్నూరు రిజర్వాయర్ పనులు పూర్తయితే పరిసర గ్రామాల రైతులకు పెద్ద ఎత్తున ప్రయోజనం చేకూరుతుందని, ఈ ప్రాంత నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆమె పేర్కొన్నారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి లోపాలు ఉండకూడదని, అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు తాము నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. ఈ పర్యటనలో ఆమె వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు ఉన్నారు.

# మహిళా ఉద్యోగుల ఉద్యోగ భద్రతపై స్పష్టమైన హామీ ఇవ్వాలి : సబితా ఇంద్రారెడ్డి




తెలంగాణలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ పరిధిలో పనిచేస్తున్న విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు తమ డిమాండ్ల సాధన కోసం చేపట్టిన సమ్మెకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మద్దతుగా నిలిచారు.ఈ సందర్భంగా మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వీవోఏల గౌరవ వేతనాన్ని 8 వేలకు పెంచే నిర్ణయంలో కీలక పాత్ర పోషించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వీవోఏల సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని, కనీస వేతనం 20 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఆందోళనల్లో భాగంగా మహేశ్వరం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం పక్కన 15వ రోజు దీక్షకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా మహిళా సంఘాలను, గ్రామ దీపికలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శిస్తూ, వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల బలోపేతానికి రాత్రింబగళ్లు శ్రమిస్తున్న వీఓఏలకు కనీస వేతనాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఎన్నో ఏళ్లుగా సేవలందిస్తున్న మహిళా ఉద్యోగుల ఉద్యోగ భద్రతపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని సబితా ఇంద్రారెడ్డి కోరారు. వీఓఏల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీ లోపల, వెలుపల బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు.

Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,